నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 23 | మార్చి | 2025 | పేజీలు : 18



## టూరిస్ట్ హబ్ గా వరంగల్



8 లో



# ఉగాదికి సన్న బువ్వ!

- బియ్యం పంపిణీకి సన్నద్ధం
- ఏప్రిల్ 1 నుంచి అమలు
- ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ
- ఇక రీసైక్లింగ్ కు చెక్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఉగాది పండుగ సందర్భంగా పథకాన్ని ప్రారం భించి ఏప్రిల్ 1 నుంచి లబ్దిదారులకు సన్న బియ్యంను అందచే యనున్నారు. గతంలోనే సన్న బియ్యం సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసినా సన్న బియ్యం లేని కారణంగా వాయిదా వేస్తూ ఉగాది నుండి అందచేస్తామని ప్రకటించింది. ఉగాది పర్వదినం రోజైన ఈ నెల 30 న సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన సన్న వ డ్ల మిల్లింగ్ పై పౌరసరఫరాల శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీకి మిగతా 2లో..

## నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

78 లక్షల 63 వేల విలువ గల నకిలీ పురుగుల మందులు, నకిలీ విత్తనాలు స్వాధీనం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2 లో

# పుష్కరాల ఏర్పాట్ల అంచనాలు సిద్ధం చేయాలి

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 22 మేజర్ న్యూస్: కాళేశ్వరం సరస్వతి పుష్కరాల కోసం చేప ట్టనున్న ఏర్పాట్లకు అంచనా ప్రతిపాదనలు త్వరిత గతిన సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొ న్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అంద చేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉందని ప్రతిపాదనలు మిగతా 2లో..





## పుష్కరాల ఏర్పాట్ల అంచనాలు సిద్ధం చేయాలి

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



మొదటి పేజీ తరువాయి..

అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాల్లో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేసే అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారు సూచించారు.స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లు గా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశ మార్గాలు, రోడ్లు మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ప్రచార గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలిస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి**

**చెల్పూర్ లో అవగాహన సదస్సు**



గణపురం రూరల్ మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు)ఎల్ విజయలక్ష్మి అన్నారు. గణపురం మండలం చేల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25 శాతం రాయితీని ప్రకటించిందని అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లో సంప్రదించాలన్నారుఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25 శాతం రాయితీ అవకాశం ఉందని ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదికి సన్న బువ్వ!

మొదటి పేజీ తరువాయి..

సన్నద్ధమైంది. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తూ రైతులను సన్నాల సాగు వైపు మళ్లించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే పేదలకు రేషన్ కార్డులపై ప్రస్తుతం దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా ఆ స్థానంలో సన్న బియ్యం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చాక ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామి ఇచ్చింది. అందుకనుగుణంగా గతంలోనే సన్న బియ్యం సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసినా సన్న బియ్యం లేని కారణంగా వాయిదా వేసి ఉగాది నుంచి అందచేస్తామని ప్రకటించింది. ఉగాది పండుగ సందర్భంగా పథకాన్ని ప్రారంభించి ఏప్రిల్ 1 నుంచి లబ్దిదారులకు సన్న బియ్యం ను అందచేస్తారు. పథకం ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డు దారులకు లబ్ది చేకూరనుంది. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యంను అందించనున్నారు. కార్డుదారులందరికి సన్న బియ్యం ద్వారా మేలు చేకూరనుంది.

### ఇక రీసైక్లింగ్‌కు చెక్...

కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికీ నెలకు 6 కిలోల చొప్పున దొడ్డు బియ్యం ప్రభుత్వం అందచేస్తోంది. అయితే తినేందుకు ఆసక్తి చూపని పేద, మధ్య తరగతి వర్గాల వారు ఆ బియ్యాన్ని కిలో రూ. 10 నుంచి రూ. 15 చొప్పున దళారులకు విక్రయిస్తున్నారు. ఈ బియ్యం తిరిగి రైస్ మిల్లు లకు చేరుతోంది.



మిల్లులు ఈ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కస్టమ్ మిల్లింగ్ కింద ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.పేదలు తినగలిగే నాణ్యమైన బియ్యాన్ని ఇస్తేనే రీసైక్లింగ్ అక్రమాలను ఆరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. వానాకాలం సీజన్ నుంచి సన్న ధాన్యం సాగును ప్రభుత్వం ప్రొత్సహిస్తుంది. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి ప్రారంభిస్తే వినియోగించుకుంటారని, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య: అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని టాస్క్ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా శనివారం అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉండగా మరోకరు ప్రస్తుతం జైలులో ఉన్నారు. నిందితుల నుండి సుమారు 78లక్షల 63వేల రూపాయల విలువ గల గడువు తీరిన, నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు,ఆరు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులలో మడ్డవాడకు చెందిన ఇరుకుల్ల వేదప్రకాశ్, లక్ష్మీపురం కు చెందిన మహ్మద్ సిద్దిక్ ఆలీ, పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన నూక రాజేష్ ఆలియాస్ రాజు, కరీంనగర్ కు చెందిన యల్లం సదాశివుడు, యం.డి రఫీక్, గొవిందరావుపేట కు చెందిన ఆళ్లచేరువు శేఖర్, ప్రకాశం జిల్లాకు చెందిన మడుగు ప్రకాశం, దుగ్గొండి కి చెందిన పొదిళ్ళ సాంబయ్య లను అరెస్టు చేయగా విష్ణు వర్ధన్ పరారీలో ఉన్నాడని, ముద్దగుల ఆదిత్య ప్రస్తుతం జైలులో ఉన్నట్లు తెలిపారు. అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్ఫోర్స్, మట్టెవాడ పోలీసులు, వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్,సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ, గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పేర్కొన్నారు. అనంతరం పోలీసులు నిందితులను విచారించగా ప్రధాన నిందితుడైన ఇరుకుల్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా ఉండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడని చెప్పారు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితులైన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జైలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీలైన దనూక,



టాటా,రైల్స్, బెయర్,అడ్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విక్రయించినట్లు తెలిపారు. నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా ఉన్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించే వారని చెప్పారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్ల గోడౌన్ లపై టాస్క్ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు చేయగా పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్లు కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కల్తీ వ్యవహారంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.





## క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం

### ఎస్ఐ టివిఆర్ సూరి




మంగపేట, మార్చి 22, సూర్య (మేజర్ న్యూస్): క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడే వారిపై కఠి నంగా వ్యవహరిస్తాం అని మంగపేట ఎస్ ఐ టివిఆర్ సూరి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్ర స్తుత కాలంలో ఆన్లైన్ బెట్టింగ్స్ ఆడి చాలా మంది యువత ప్రా ణాలు కోల్పోతున్నారని తెలిపా రు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సంఘటనలు మండలంలో జరగకుండా చూసుకునే బాధ్యత మనదే అని తెలిపారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారనే విషయంపై గమనిచాలని, పిల్లల అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదని అన్నారు. బెట్టింగ్ లు, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100 లేదా పోల్స్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## జీవకోటికి ప్రాణాధారం నీరు

### ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

### తహసీల్దార్ గిరిబాబు



వెంకటాపూర్ (రామప్ప) మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య :జీవకోటికి నీరే ప్రాణధారమని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ గిరిబాబు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రం ను ప్రారంభించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ గిరిబాబు మాట్లాడారు.నీరు లేనిదే జీవం లేదని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టాలని పేర్కొన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పనుల నిమిత్తం కార్యాలయం కి వచ్చే మండల ప్రజల కోసం తహసీల్దార్ కార్యాలయం లో చలి వేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్. ఐ విజేందర్ తోపాటు కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య చికిత్సకై ఆర్థిక సహాయం



గీసుగొండ మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి రమేష్ - నాగమణి ల కూతురు పుట్టిన కొన్ని రోజుల తర్వాత కడుపు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నది.నిరుపేద కుటుంబం కావడంతో,ఆ చిన్నారి పాపకు వైద్య చికిత్స చేయించడానికి ఇబ్బందులు పడుతూ,సాయం అందించాలని ప్రాధేయపడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న హన్మకొండలో ఉంటున్న గీసుకొండ గ్రామానికి చెందిన ఏనుగుల మంజుల -సాంబరెడ్డి దంపతులు మానవత్వంతో స్పందించి రూ.3వేలు పంపగా అట్టి నగదును కర్ణకంటి రజిత -రాంమూర్తి దంపతులు ఆ చిన్నారి పాప తల్లికి అందజేశారు.



## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి,మార్చి 22(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన కసరబోయిన సాయమ్మ, కసరబోయిన కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మృతుల చిత్రపటాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు బందేల బాలరాజు, గారె నర్సయ్య, ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్,చందు రాము యాదవ్, చెడుపాక కుమార్,ఎండీ యూసఫ్,గుడ్ల గురునా థం ఎండీ అక్బర్,యాదగిరి,చందు సతీష్,ఉబ్బని సింహా ద్రి, పిరని జంపి,పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి 5016 రూపాయల విరాళం



స్టేషన్ ఘనపూర్, మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమల నాధ స్వామి ఆలయంలోఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి డివిజన్ కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి మల్లికార్జున్ జ్యోతి దంపతులు 5016 రూపాయల విరాళం పూజారి రామానుజాచార్యులకు శనివారం అందించారు. వారికి దేవాలయం తరపున ధన్యవాదములు తెలుపుతూ వారిపై స్వామి వారి ఆశీస్సులు సదా వెన్నంటి ఉండాలని కోరుతూ ఇదే విధంగా గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని పూజారి కోరారు.ఈ కార్యక్రమంలో కుంభం నరేందర్, హేమలత, యాదమ్మ,స్వాతి,హరిప్రియ, చింత లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన భాజపా జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి



కొత్తపల్లిగోరీ(రేగొండ),మార్చి 22,మేజర్ న్యూస్ (సూర్య) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిన దేవరాజ్ మృతి చెందగా శనివారం భాజాపా జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి,నివాళులు అర్పించారు. అనంతరం పార్థివ దేహం మీద పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వారి వెంట మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, నాయకులు విష్ణు యాదవ్, బూత్ అధ్యక్షులు జోరు వీరేశం, పుట్ట రాంబాబు, బమ్మ రవీందర్, నాయకులు బాబురావు, నెల్లి వేణు , పల్లెబోయిన నవీన్, గజ్జి నాగరాజు, పుట్ట కిషన్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించిన విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు

### మానవ వాళీ మనగడకు నీరే ప్రాణ దారం



నర్సింహులపేట,మార్చి22 సూర్య మేజర్ న్యూస్. మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించిన విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు.మానవాళి మనగడకు నీరే ప్రాణధారమని విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు.శనివారం ప్రపంచ జల దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులచే ప్లకార్డుల ప్రదర్శనతో మండల కూడలిలో ర్యాలీ నిర్వహించారు.నీటి పొదుపుగా వాడాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలభద్రతతోనే భవిత సురక్షితమని ఏటా మార్చి 22వ తేదీని ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.నీటి ప్రాముఖ్యత,పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు.దీని ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన అవసరమని అన్నారు.ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరేష్ మాదిగ

మల్హార్, మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య : సామాజిక ఉద్యమాల సూర్యుడు, ప్రజానాయకుడు, మాదిగల ఆత్మగౌరవానికి మార్గదర్శి అయిన మంద కృష్ణ మాదిగ గారి మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ విజయం సాధ్యమైంది ఎమ్మార్పీఎస్ మల్హర్రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఎస్సి వర్గీకరణ ఫలాలు సాధించుకున్న తరుణంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో 30 సంవత్సరాలు రాజీ లేని పోరాటాన్ని ముందుకు నడిపించిన మందకృష్ణకు మాదిగ సమాజం మొత్తం రుణపడి ఉంటుందని మాదిగలకు వెయ్యి తరాల భవిష్యత్తును అందించిన పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎప్పుడు మాదిగ సమాజం ఉంటుందని తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరగాలని పోరాటం చేసిన ఏకైక ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగ మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రదాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, ఎమ్మెఎస్ఎఫ్ అధ్యక్షులు ఇందారపు సిద్ధు,ఇందారపు శ్యామ్, మోతే దీక్షిత్,



కేసారపు అరుణ్, ఇందారపు హేమంత్, కుమారస్వామి,సమ్మయ్య, మారుపాక దేవేందర్, ఇందారపు ఛరణ్,జంగం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 నాటికి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు



కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య: మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపిక చేసామని , ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపివో సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసే జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి,వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న బాల బాలికలను గుర్తించి అర్హులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సీడీపీఓలు ఎం విశ్వజ, కె స్వాతి, స్వరూప,బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా చైల్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ , సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 22 మేజర్ న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, రేగొండ మండలంలో బుద్ధారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికారడ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకుసాగునీరు అందించే కాలువలను సకాలంలో పూడిక తీయించాలి

### పాలకుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో అవరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవాదుల కాలువలను తవ్వి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కాలువల్లో ఉన్న పూడికతీతను తొలగించడంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కాలువల ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని అసెంబ్లీలో వివరించారు. నియోజకవర్గంలోని మరికొన్ని కాలువల్లో పూడికతీత పనులు అలానే ఉన్నాయని ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. పూడికతీత పనులు చేపట్టకుంటే రైతులకు సకాలంలో సాగునీరు అందదని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసి చూపిందని వివరించారు. పదేళ్లుగా కాలువల మరమ్మతు పనులు చేసి ఉంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు అసూయ పడుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమ అమలును పోర్చుకోవడం లేదని విమర్శించారు.గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం 40% మిస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పదేళ్ల మంచిని మేము ఎత్తుకెళ్లలేదని, పదేళ్లుగా ప్రజలను విస్మరిస్తేనే ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అధికారంలోకి రావడానికి అవకాశం కల్పించారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించడంతో ఒక్కో మహిళ వ్యాపారవేత్తలుగా వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏదైనా ఒక మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోవడంలేదని, విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విమర్శలు మాని అభివృద్ధి సంక్షేమ పథకాలకు బాసటగా నిలవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఇళ్లపై నుండి 11 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆమె కోరారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు

### ట్రాకింగ్ సిస్టం ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ అర్బన్, మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం సేకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, రైతులు ఏ దశలోను ఇబ్బందులు పడకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రబీ సీజన్ 2024-25కి సంబంధించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సంవత్సరానికి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గతం లో ఎలాంటి ఇబ్బందులు రాలేదని, ఈసారి కూడా అలాగే సాఫీగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు .దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి



164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని తెలిపారు. ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను మెయింటైన్ చేయాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరంలో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలని పేర్కొన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాగా, రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిఎమ్ఆర్ గురించి కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2024.25 కి సంబందించి ప్రభుత్వంకి అప్పగించాలిసిన బియ్యన్ని త్వరగా ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. సమావేశం లో ఆర్డీఓ గోపిరామ్, డి ఆర్డీ ఓ వసంత, బియ్యం డి ఎం సివిల్ సప్లై హాతీరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్ , జిల్లా లోని రైస్ మిల్లర్లు, డి. పి. ఎమ్, రవాణా శాఖ అధికారి, మార్కుఫెడ్, ఏ ఈ ఓ, గన్ని గోదాం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### మేయర్ గుండు సుధారాణి

### పట్టణ ప్రణాళిక అధికారులతో ఎల్ఆర్ఎస్, నాలాల విస్తరణ, తదితర అంశాలపై సమీక్షించిన మేయర్



వరంగల్ టౌన్, మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితరాం శాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్లు, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీలోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించిప్లాట్లు క్రమబద్దీకరణ చేసుకునేలా చూడాలన్నారు.క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు.జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు.బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగాహన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫో ర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాల కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు.సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నశ్రీన్ బానో, ఇంచార్జి ఇర్షాద్, రజిత, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



## వర్షపు నీటిని ఆదా చేయాలి

పర్వతగిరి (మార్చి 22) సూర్య న్యూస్ : వర్షం ద్వారా పడిన ప్రతి నీటి చుక్కను ఆదా చేయాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మరియు తాసిల్దారు కార్యాలయం ఆవరణలో పడిన వర్షపు నీటిని భూమి లోపల ఇంకడానికి రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి ఎంపీ ఓ పాట శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ కు జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలి

### వీరగోని రాజకుమార్

### గీసుగొండలో జాతీయ స్థాయి ఖోఖో కోచింగ్ క్యాంపు ప్రారంభం

### ఈ నెల 28 వరకు కొనసాగనున్న క్యాంపు

గీసుగొండ మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య): ఒడిస్సా లో జరిగే జాతీయస్థాయి ఖోఖో టోర్నమెంట్ లో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి వరంగల్ కు పేరు తీసుకురావాలని వీరగోని రాజకుమార్ క్రీడాకారులకు సూచించారు. శనివారం గీసుగొండ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28 వరకు జాతీయస్థాయి ఖోఖో శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోచింగ్ క్యాంపును 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో టోర్నమెంట్ కన్వీనర్ వీరగోని రాజకుమార్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జట్టును వరంగల్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు,జాతీయస్థాయి క్రీడల్లో కూడా విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు.తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జట్టును టాప్ 8 లో నిలిపితే ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయన్నారు.ఈ జాతీయ స్థాయి క్రీడలు ఒడిస్సా లోని పూరీలో ఈనెల 31 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయని వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ తెలిపారు.57వ జాతీయస్థాయి ఖోఖో కోచింగ్ క్యాంపులో పురుషులు 20 మంది మహిళలు 20 మంది ముగ్గురు కోచ్ లు,5గురు ఖోఖో అసోసియేషన్ ఆఫీస్ బేరియర్స్ పాల్గొంటున్నారని క్యాంపు ఇన్చార్జి కోట రాంబాబు తెలిపారు.తెలంగాణ పురుషుల,మహిళల జట్లకు చీఫ్ కోచ్ గా



ఇంటర్నేషనల్ ప్లేయర్స్ ఆసియా క్రీడలలో భారత ఖోఖోజట్టు కెప్టెన్ వహించి ప్రథమ స్థానంలో నిలిపిన పండుగ ఆనంద్, పురుషుల జట్టుకు సౌత్ ఏషియన్ గేమ్స్ మెడలిస్ట్ బోజ్జం రంజిత్,మహిళల జట్టుకు ఎన్.ఐ.ఎస్ కోచ్ మాధవి కోచులుగా వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మాజీ సర్పంచ్ దౌడు బాబు,ఉప సర్పంచ్ బిక్షపతి,విశ్వనాధపురం గ్రామ ఉప సర్పంచ్ కొమురయ్య,గీసుకొండ సొసైటీ డైరెక్టర్ సునీల్,కోట ప్రమోద్,ఇనుముల ప్రభాకర్,వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్,తెలంగాణ రెఫరీస్ బోర్డు చైర్మన్ సదానందం,హైదరాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోచప్ప, వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మానుపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నిహీరకు జాతీయ స్థాయి ఉగాది పురస్కారం

### పలువురి అభినందనలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి22 మేజర్ న్యూస్ సూర్య: కే ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్, విశ్వవిఖ్యాత ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ వారు సంయుక్తంగా వివిధ కళలలో సేవలు అందిస్తున్న, సేవ చేస్తున్న వారిని గుర్తించి ఉగాది 2025 పురస్కారాలను ఈనెల 16వ తేది ఆదివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని చిక్కడపల్లి, త్యాగరాయ గాన సభలో నిర్వహించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన చిన్నారి బోనగిరి నిహీరకు భరతనాట్యం విభాగంలో జాతీయ స్థాయి విశ్వ ( బాల ) విభూషణ్ అవార్డు 2025 ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వీ ఆర్ వెంకటేష్, కోటేశ్వరమ్మ, దైవజ్ఞ శర్మ, గోల్ మెన్ సూర్య, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారి నిహీరకు పురస్కారం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ నిహీరతో పాటు తల్లిదండ్రులు బోనగిరి రవళి, శ్రీకాంత్, మాస్టర్ తూర్పాటి తిరుపతి ( నాని ) లకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.




# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్, మార్చి22,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్ వెంకన్న డివిజన్ కేంద్రంలోని పల్లాగుట్ట క్రాస్ వద్ద గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాల అలాగే హోలీ క్రాస్ పాఠశాల, జిల్లాపరిషత్ సెకండరీ బాలికల ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న 10 వ తరగతి పరీక్ష





కేంద్రాలను శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగావిద్యార్థులకు తాగు నీటి వసతి ఏర్పాటు చేశారా లేదా అని పరిశిలించి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా జరిపించాలని చీఫ్ సూపరిండెంట్,డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అవగాహన సమావేశం

వరంగల్ లీగల్ మార్చి 22:మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి న్యాయమూర్తి యం.సాయి కుమార్ సూచన మేరకు వరంగల్ జిల్లా మొదటి, మూడవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు నందికొండ రితిక, హారిక ఎంజీఎం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి, లబ్ధి కొరకు ఈ చట్టం ప్రవేశపెట్టబడిందన్నారు. కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని, 60 సంవత్సరాలు దాటిన






నిర్మాణ కార్మికులు పనులలో ఉండరాదని తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు,వేరే ఇతర కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డును పొంది ఉండాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్నట్లయితే సదరు సంక్షేమ పథకాల లబ్ధి పొందుటకు అర్హులవుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్మికులకు వర్తించే వివాహ బహుమతి పథకం, ప్రసూతి లబ్ధి పథకం, ప్రాణాంతక ప్రమాదాల లబ్ధి పథకం, ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించే పథకం, సాధారణ మరణ లబ్ధి పథకం, జాతీయ పింఛను పథకం మొదలగు పథకాల గురించి కార్మికులకు వివరంగా తెలిపారు. లేబర్ కార్డు జాప్యత, లేదా సంక్షేమ పథకాల జాప్యత ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థలకు తెలియజేసి, సత్వర న్యాయం పొందాల్సిందిగా సూచించారు. అనంతరం కార్మికులకు లేబర్ కార్డులను న్యాయమూర్తులు అందించారు. ఈ సదస్సులో వరంగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, సహాయ లేబర్ కమిషనర్ జి.నారాయణస్వామి, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మేనేజర్ శరవనన్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే





## సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి

## అదనపు కలెక్టర్ మహేందర్ జీ

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 22 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని బాలసదనంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలోని డిఐసి (కమిటీ) తనిఖీలు నిర్వహించడం జరిగినది. జిల్లా సంక్షేమాధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిఐసి చైర్మన్ హోదాలో నేతృత్వం వహించిన జిలా అదనపు కలెక్టర్ మహేందర్ జీ తనిఖీ బృందం బాలసదనం (బాలికలు) లో త్రైమాసిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా బాలల సంరక్షణ గృహంలోని రికార్డులను పరిశీలించడం పరిశీలించారు. అనంతరం హోమ్ లో పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలను గురించి పిల్లలతో ముఖాముఖీ జరిపి తెలుసుకున్నారు. అనంతరం హోమ్ లో ఉన్న సౌకర్యాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా, లేదా అని పరిశీలించారు. ఆ తరువాత బాలికల హోమ్ లో పాటించాల్సిన భద్రతా పరమైన జాగ్రత్తలను గురించి బాలసదానం సూపరింటెండెంట్ కు సూచించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని మ్యాట్రన్ కి సూచించారు. ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి అని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతూ జై జై చట్టంలోని నిబంధనల ప్రకారం హోమ్ ను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. హోమ్ లోని బాలికలకు మన సంరక్షణ గృహం అంటే స్వంత ఇల్లు అనే భావన కలిగేలా పిల్లతో ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే సైకియాట్రిస్ట్ నమ్రత పిల్లలతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైకియాట్రిస్ట్ నమ్రత, మెడికల్ ఆఫీసర్, ఎన్జీవో ప్రతినిది నాగరాజు, సూపరింటెండెంట్ శ్రీమతి సుమతి, మ్యాట్రన్ అరుణ, కృష్ణవేణి, కౌన్సెలర్ రాణి, చైల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, బాలసదనం సిబ్బంది, హోమ్ లోని చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ , మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య:అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అంగన్వాడీ కేంద్రాల భవనాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమ్మతు పనుల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకు చేపట్టిన అభివద్ధి, ఇతర వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతి, పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ జరిగిన అభివద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీవోలను కలెక్టర్ ఆదేశించారు. పురోగతి లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆలస్యం చేయకుండా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర శాఖల అధికారులు, సీడీ పీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలో 100 శాతం విద్యార్థులు హాజరు

మంగపేట, మార్చి 22, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలం లోని కమలాపురం, మంగపేట, రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలలో 100 శాతం విద్యార్థులు హాజరు అయినట్టు ఎంఈఓ మేనక తెలిపారు. గత రెండు రోజుల నుంచి 10 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జడ్పీహెచ్ఎస్ కమలాపురంలో 150 మంది, జడ్పీహెచ్ ఎస్ మంగపేటలో 131మంది, జడ్పీహెచ్ఎస్ రాజపేటలో 99 మంది హాజరు కాగా 100 శాతం విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారని ఎంఈఓ తెలిపారు.

# మీ రక్షణ, భద్రత.. మా బాధ్యత

## వీరాపురం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ

## గ్రామస్తులకు అన్నివేళలా సహకరిస్తామని

## హామీ ఇచ్చిన ఎస్పీ శబరీష్.పి

వాజేడు, మార్చి 22 (మేజర్ న్యూస్ సూర్య): పౌరుల భద్రత తమ బాధ్యతగా భావిస్తామని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు శనివారం జిల్లాలోని వాజేడు మండలంలోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచు కోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచు కోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీని అభ్యర్థించారు. అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





# టూరిస్ట్ హబ్ గా వరంగల్





**కాకతీయుల కళా సంపదను కాపాడుదాం**

**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి**

**జిల్లాలోని పలు కాకతీయుల కట్టడాలను**

**పరిశీలించిన కూడా చైర్మన్, జిల్లా కలెక్టర్**

గీసుగొండ మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ లో ఉన్న కాకతీయ కట్టడాలను రక్షించుకుని,టూరిస్ట్ హబ్ గా వరంగల్ ను తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో వున్న కాకతీయుల కాలం నాటి పురాతనమైన ఏకవీరా దేవి ఎల్లమ్మ దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పర్యావరణ పర్యాటక, వారసత్వ పర్యాటక,సాంస్కృతిక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలకు ప్రణాళికా రూపొందించి పనులను వేగవంతం చేయాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు.కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కాకతీయుల వారసత్వమయిన దేవాలయాలు ఇతర ప్రదేశాల అభివృద్ధి,పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసే దిశగా పనిచేయాలని,సందర్శకులకు మంచి పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని అన్నారు.కాకతీయుల కీర్తి ప్రతిష్టలను దశదిశలా వ్యాపింపచేసిన అద్భుత నిర్మాణం వరంగల్ కోటని దక్షిణ భారతదేశ వాస్తు శిల్ప కళకు గొప్ప తార్కాణంగా నిలిచిందని,వరంగల్ కోటను పరిరక్షించుకుంటే రామప్ప లాగే దీనికి కూడా యునెస్కో వారసత్వ గుర్తింపు దక్కే ఆస్కారం ఉంటుందని తెలిపారు.రాజులు,రాజ్యాలు పోయిన వారు నిర్మించిన కోటలు,రాజ ప్రసాదలు, ప్రజా వినియోగ భవనాలు, దేవాలయాలు,భావులు,చెరువులు వంటి ఎన్నో సాంస్కృతిక చిహ్నాలు గత కాలపు వైభవాలకు, వాస్తుకళా నైపుణ్యాలకు నిదర్శనాలుగ మన కళ్ళముందే ఉన్నాయని,ఇటీవల ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఇందుకు ఉదాహ రణ అని అన్నారు. కార్యక్రమంలో జి.డబ్ల్యు.ఎంసీ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవో,పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్,పర్యాటకశాఖ జిల్లా అధికారి శివాజీ,టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య,గీసుగొండ తహసిల్దార్ రియాజుద్దీన్,రెవిన్యూ సిబ్బంది,జిల్లా యంత్రాంగం,స్థానిక నాయకులు కొండేటి కొమరారెడ్డి,ఆడెపు రమేష్,బెజ్జాల కుమారస్వామి,రాధారపు శివకుమార్, కర్రు కుమారస్వామి,బిల్లా రమేష్,కొత్తపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

# రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**206 రబీ ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ , మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 2024-25 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్లో జిల్లాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధించి 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం తో కలిపి మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి రెండవ వారాల నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పనితీరును చెక్ చేసి సర్టిఫై చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3 ఫేస్ విద్యుత్ ఉండాలని అన్నారు. అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు వీలుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన మేరకు హమాలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య: సిద్దిపేట- ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డీజీ పరిధిలో జిల్లాకు సంబంధించి నిర్మాణంలో ఉన్న రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సిద్దిపేట- ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట- ఎల్కతుర్తి వరకు 63.64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు ఉండగా హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న 17.5 కిలోమీటర్ల లో ఇప్పటివరకు 16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఎల్కతుర్తి, ముల్కనూర్ పరిధిలో ఒక్క కిలోమీటర్ దూరం వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న జాతీయ రహదారి నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు తెలుపగా ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలను నాటడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు . ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### భూపాలపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య



మల్హార్, మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య : వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య నాయి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ఉద్యమంలో జర్న లిస్టులు కీలకపాత్ర పోషించారని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరోన సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని జర్నలిస్టులందరికి హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా డానియల్



జఫర్ ఘడ్,మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమకారుల సంఘం స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కన్వీనర్ గా రడపాక డానియల్ నియ మించినట్లు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా నూతనంగా నియోజ కవర్గ కన్వీనర్ గా ఎన్నికైన డానియల్ మా ట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్స రాలుగా ఉద్యమకారులను నిర్లక్ష్యానికి గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమకారులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు పలు అభివృద్ధి పథకాలలో లబ్ధి చేకూరేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఉద్యమకారుల సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా తనను నియమించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందనగిరి రజనీకాంత్ కు సహకరించిన ఉద్యమకారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీఎస్పీ రేగొండ మండలాధ్యక్షుడిగా ఇంజపల్లి శ్రీకాంత్



రేగొండ,మార్చి 22,మేజర్ న్యూస్ (సూర్య) : బహుజన సమాజ్ పార్టీ రేగొండ మండల అధ్యక్షులుగా మడ్తపల్లి గ్రామానికి చెందిన ఇంజపల్లి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నియోజక వర్గ ఇన్చార్జి వేల్పుల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మండల అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బలహీన వర్గాలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ రాజు, మేకల ఓంకార్, స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఒకే దేశం ఒకే ఎన్నిక జరగాల్సిందే




### బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు రూరల్, మార్చ్ 22 ( మేజర్ న్యూస్ సూర్య) : దేశవ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదంతో ముందుకు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం స్పష్టం చేశారు. శనివారం ములుగులో పార్టీ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బలరాంతోపాటు రాష్ట్ర నాయకుడు పల్లా బుచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలో శ్రీకాంర చుట్టడం సంతోషకరమన్నారు. ఈవిధానం ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్ధికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబ డుతారన్నారు. గెలిచిన తరువాత 5ఏళ్ల ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా పాలన కొనసాగుతుందన్నారు. ఆర్థిక, పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం తమ పనులపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధం గా ఈ ఎన్నికల వలన సుమారు రూ.1,35,000 కోట్ల రుపాయల ధనం ఆదా అవుతుందని, ఇది ఒక రాష్ట్ర బడ్జెట్ తో సమానమని అన్నారు. స్వప్రయోజ నాలను పక్కనపెట్టి ప్రజల కోసం ఏకాభిప్రాయంతో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి మద్దతు పలకాలని కోరారు. పార్టీ లకు అతీతంగా యువకులు, మేధావులను భాగస్వామ్యం చేస్తూ చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ




కార్యక్రమంలో ఒకే దేశం- ఒక ఎన్నిక జిల్లా కన్వీనర్ జినుకల కృష్ణాకర్ రావు, మండల కన్వీనర్ బైకాని మహేందర్, బీజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్యా జవహర్ లాల్, యస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, నాయకులు రవిరెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, వైద్యుల తిరుపతి రెడ్డి, గాదం కుమార్, గుండబోయిన శ్రీహరి, లకావత్ రాజ్‌కుమార్, లక్ష్మి, సారన్న, రఘువీర్, ప్రశాంత్, విక్రమ్, రవితేజ, వైనాల సంపత్, అప్పని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,మార్చి 22, మేజర్ న్యూస్(సూర్య) : పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శనివారం సాయంత్రం రేగొండ మండల కేంద్రంలోని మజీదులో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర





భావంతో ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, ఉమ్మడి రేగొండ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,నేతలు ఎన్ఎస్ఆర్, బాబురావు, పున్నం రవి,మైస బిక్షపతి,పట్టెం శంకర్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సాబీర్ అలీ,సూధనబోయిన ఓం ప్రకాష్,ముద్దమల్ల రవి, కోయిల క్రాంతి, మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ కాంగ్రెస్‌లో వర్గపోరు



**పాత క్యాడర్ ను పట్టించుకోని కడియం**

**కాంగ్రెస్ ను బతికించింది సిగపురం ఇందిర**

**ఎమ్మెల్యే కడియం పద్ధతి మార్చుకోవాలి**

**ఇందిరకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి**

స్టేషన్ ఘనపూర్, మార్చి22,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గ పోరుభగ్గుమంది.పాత క్యాడర్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకోవడం లేదని ఇందిర వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాలులో మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్ ఆధ్వర్యంలో ఇందిర వర్గీయుల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భం గా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు కొత్తపల్లి భిక్షపతి,చేపూరి రాజశేఖర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండాను తమ భుజాలపై మోస్తున్నామని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బతికించింది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అని పేర్కొన్నారు. తాము ఇప్పటి వరకుకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, లేకున్నా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.స్వల్ప ఓట్లతో ఇందిరా ఓటమిపాలైనాగాని పార్టీ అధికారంలోకి వచ్చిందనీ సంతోషపడ్డామని ఇందిరకు నియోజకవర్గ ఇంచార్జ్ పదవి రావడంతో సంతృప్తి చెందామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తక్కువ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరి సోదరి ఇందిర చెబితేనే తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పిన ఎమ్మెల్యే ఆమెకు నామినేటెడ్ పదవులు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తల బ్రతుకులు బాగుపడతాయనుకున్నామనివేరే పార్టీలో గెలిచి మా పార్టీలోకి వచ్చిన కడియం నామినేటెడ్ పదవుల్లో ఇందిర నియమించిన వారిని తొలగించి బీఆర్ఎస్ పార్టీనుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. తాము జెండాలు మోసి జనాలను ముఖ్యమంత్రి సభకు తరలిస్తే తమను పక్కన బెట్టి కడియం వర్గీయులకు స్టేజి పాసులతో సహా వి ఐ పి,వి వి ఐ పి పాసులు ఇచ్చారని పేర్కొన్నారు.ఇందిర లేకపోతే స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ లేదని మొదటి నుంచి కాంగ్రెస్ లో ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత అన్నటువంటి కడియం మాట మార్చారని విమర్శించారు.తాము పదవులు కాంట్రాక్టర్లు అడగడం లేదని,పార్టీలో తమని గుర్తిస్తే చాలని కోరారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన పద్ధతి మార్చుకోకపోతే గాంధీభవన్ కు వెళ్తామని అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఇందిరకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని,ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పాత కార్యకర్తలను పూర్తి స్థాయిలో గుర్తించాలని వారు కొరారు.ఈ సమావేశంలో చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి,నాయకులు కండ్లకోలు బాలరాజు,నారగొని పద్మ,రాంచందర్,జీడీ కొర్నేల్,మంద ఆరోగ్యం, బత్తిని ఎల్లగౌడ్,మునిగాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జీవరాశుల మనుగడకు నీరే ఆధారం

**నీటి సంరక్షణ అందరి బాధ్యత**

**ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్**

భూపాలపల్లి రూరల్ (మహాముత్తారం) మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య: భూగోళం జీవరాశుల మనుగడకు నీరే ఆధారమని నీటి సంరక్షణ అందరి బాధ్యతని మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు అనంతరం విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోస్టర్ మేకింగ్ పోటీ నిర్వహించారు అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జీవరాసుల మనుగడకు నీరు ముఖ్యమైందని మన దేశంలో నీటి కొరత అధికంగా ఉందని విద్యార్థులు తమ తల్లిదండ్రులను జాగృతం చేసి నీటి పొదుపు పై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు అనేక దేశాలు నీటి కొరతతో అల్లాడుతున్నాయని రాబోయే తరాలకు నీటిని సమృద్ధిగా అందించడానికి నేటి నుండే నీటి పొదుపు






అనేది ఒక ఉద్యమంలో కొనసాగాలని పేర్కొన్నారు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి మీద ఉందని సామాజిక బాధ్యతగా భావించి నీటి పొదుపు పై విస్తృతంగా అవగాహన చేయడంలో విద్యార్థులు ఉండాలని పేర్కొన్నారు అనంతరం బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు నల్లాల ద్వారా నీరు ఎంతగానో వృధా అవుతుందని సకాలంలో స్పందించి విద్యార్థులు తమ బాధ్యతగా భావించి నీటి వృధాను అరికట్టడంలో ముందుండాలని పేర్కొన్నారు విద్యార్థులు నీటి సంరక్షణ గురించి తమ స్వీయ అనుభవాలను వివరించారు 9వ తరగతి విద్యార్థి కొండ గొర్ల గణేష్ నీటి సంరక్షణ పై వేసిన పోస్టర్ మేకింగ్ అందరినీ ఆకట్టుకుంది అనతరం సతీష్ రెడ్డి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల చేత నీటి పొదుపు మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెనుకుల యాదగిరి జి సుధాకర్ రెడ్డి సి ఆర్ పి బాబు ఆర్ట్ టీచర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నీటిని సంరక్షిద్దాం కరువును తరిమికొడదాం



రాయపర్తి, మార్చి 22(మేజర్ న్యూస్ సూర్య): నీటిని సంరక్షించి కరువును తరిమికొట్టాలని జిల్లా జియాలాజిస్ట్ బైరి రవి,భూగర్భ శాఖ జిల్లా అధికారి మెరుగు శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని, వరంగల్ జిల్లా భూగర్భ శాఖ మార్పు సొసైటీ ఆధ్వర్యంలో నీటిని సంరక్షిద్దాం కరువు తరిమికొడదాం అనే నినాదంతో విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం నీరేనన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు అధునాతన పద్ధతులను పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట మార్పిడి చేసుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనస్విని,మార్పు సొసైటీ వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ పోరెల్ల విప్లవ్, అడిషనల్ కో- ఆర్డినేటర్ లు గాదేపాక శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, రాయపర్తి సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, హైడ్రాలజిస్ట్ సర్దార్ గురుదేవ్ సింగ్, క్లస్టర్ ఏఈవోలు క్రాంతి, సాయి, సామాజిక కార్యకర్తలు పోలేపాక భిక్షపతి, చిన్నపాక రాంబాబు, గ్రామ రైతులు, గొల్లపల్లి సదా శ్రీనివాస్, లెక్కల నారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి, మూడుకే యాకయ్య, బూడిద రవి, పోలేపాక శ్రీను, కందుకూరి రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉపాధి కూలీలుకొలతల ప్రకారం పనిచేసి పూర్తి వేతనం పొందాలి**

**వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**



గణపురం రూరల్ మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేసి పూర్తి స్థాయి 300 వేతనం పొందాలని వేసవిలో పని స్థలాల వద్ద కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్డు పనులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ, నరేష్ ఎంపీడీవో భాస్కర్ లు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం కూలీలు పని చేసి రూ.300 వేతనం పొందాలని అన్నారు కూలీలు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కూలీలకు సూచించారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ లను పంపిణీ చేశారు. వారి వెంట ఏపీఒ రాజు,పంచాయతీ కార్యదర్శి షఫీ, బి టి ఎఫ్ రాజశ్రీ, ఫీల్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే - పోలీసుల కర్తవ్యం

### జిల్లా ఎస్పీ డా.శబరిష్

వాజేడు, మార్చి 22 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలోని వాజేడు మండలం లోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆ పరిసర ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని, ప్రజలకు నిత్య అవసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదు అని, ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఈనాడు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ మధు కుమార్, డాక్టర్ రవితేజ, తేజ హాస్పిటల్ ఏటూరునాగారం వారి వైద్య సిబ్బంది పాల్గొని ప్రజల ఆరోగ్య స్థితి గతులు పరీక్షించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎస్పి శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్సు లు రాజ్ కుమార్, తిరుపతి, కృష్ణ ప్రసాద్, మరియు సివిల్ అండ్ సీఆర్పీఎఫ్ సిబ్బంది, వైద్య సిబ్బంది




పాల్గొన్నారు. మెడికల్ క్యాంపుని ప్రారంభించిన తరువాత ఎస్పీ బయలుదేరుతుండగా కొంగాల గ్రామ ఉపాధ్యాయుడు వచ్చి, కొంత మంది పిల్లలు బడికి రావడం లేదని, చెడు అలవాట్లకు గురి అవుతున్నారు అని చెప్పి బాధ పడినారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ సదరు పిల్లల ను వారి తల్లి తండ్రులను పిలిపించి వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఆ వెంటనే గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తల్లిదండ్రులు భాధ్యత గా తమ పిల్లలను పాఠశాల కు పంపించాలి అని అన్నారు. వారు చదువుని నిర్లక్ష్యం చేస్తే అది వారి భవిష్యత్తు పై ప్రభావం చూపుతుంది అని అన్నారు.





## పర్వతగిరి రిజర్వాయర్ పై దర్యాప్తును వేగం చేయాలి

పర్వతగిరి (మార్చ్ 22 )సూర్య న్యూస్ : పర్వతగిరి రిజర్వాయర్ గురించి అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధ్వజమెత్తారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన పాపాలను మోస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....పర్వతగిరి మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేశారు. దానిమీద అవుక తౌవుకలు చేసి నాసిరకంగా పని చేసి 80 కోట్ల రూపాయల బిల్లు తీసుకున్నారు దీని మీద విజిలెన్స్ ఫిర్యాదు కి చేశామన్నారు. అది ఇంకా విచారణ లో ఉందన్నారు.పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీని గుర్తించలేకపొగ భూమి అంతా అన్యాక్రాంతం అయ్యింది అన్నారు. అధ్యక్ష మీ ద్వారా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకు వెళ్తున్న వారు త్వరలోనే దీని పైన స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి రైతులకు న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అసెంబ్లీలో కోరారు.

## ఫారెస్ట్ రేంజ్ అధికారి బాలరాజు అరెస్టు

### కోర్ట్ కు తరలింపు

### ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరు నాగారం. మార్చి 22.మేజర్ న్యూస్ సూర్య: గతంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కన్నాయి గూడెం. ఏటూరు నాగారం ఇన్చార్జి రేంజ్ అధికారిగా పనిచేసిన బాలరాజు తునికాకు కూలీల బోనస్ డబ్బులు 2 లక్షల 70 వేల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు స్థానిక ఫారెస్ట్ అధికారులు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బాలరాజు ఔట్సోర్సింగ్ వారి అకౌంట్లో నగదు బోనస్ డబ్బులు పడడంతో ఇట్టి డబ్బులు డ్రా చేయించుకొని తన స్వంతానికి వాడుకొని అక్రమాలకు పాడినట్లు నిర్ధారణ కావడంతో ఫారెస్ట్ రేంజి అధికారి ఫిర్యాదు మేరకు రేంజ్ అధికారి బాలరాజు ను అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి కోర్ట్ కు తరలించడం.జరిగింది ఎవరైనా అవినీతి అక్రమాలకు



పాల్పడితే చూస్తూ ఊరుకునేలేదని వారు ఎంతటి వారైనా చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సరఫరా పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఫిల్టర్ బెడ్ల పరిధిలో గల డివిజన్లలో నీటి సరఫరా పంపిణీ పై సుడిగాలి పర్యటనలు

### పోచమ్మ మైదాన్ జంక్షన్ ప్రాంతం లో పరిశుభ్రత కు చర్యలు చేపట్టండి

వరంగల్ టౌన్, మార్చి 22 ,మేజర్ న్యూస్ సూర్య: వేసవి లో నీటి సరఫరా పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.నీటి సరఫరా పంపిణీ తీరు పై క్షేత్ర స్థాయి లో శనివారం దేశాయి పేట ఫిల్టర్ బెడ్ తో పాటు పుప్పాలాగుట్ట, చార్ బౌలి వాటర్ ట్యాంక్ లను మేయర్ సందర్శించి వాటి పరిధిలో గల డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సమర్థవం తంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని అందులో భాగంగా నగరం వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. దేశాయిపేట ప్రతాప





రుద్ర ఫిల్టర్ బెడ్ ఆకస్మికంగా సందర్శించిన మేయర్, 13,18,19,20,21 ,22,23,36 డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని నీటి నాణ్యతను పరిశీలించారు. దేశాయి పేట ఫిల్టర్ బెడ్ పరిధి లో 57 లీకేజీ లు గుర్తించి 39 అరికట్టడం జరిగిందని, మిగతావి కూడా త్వరలోనే అరికట్టడం జరుగుతుందని తెలిపారు. మూడు ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతున్నట్లు గుర్తించి, రెండు ప్రాంతాల్లో అరికట్టమని మరో ప్రాంతం లో అరికట్టనున్నామని అధికారులు తెలిపారు.అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో బల్దియా నిర్వహిస్తున్న ఈ-సేవా కేంద్రం లో ఆకస్మికంగా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరు తో పాటు ఎల్ ఆర్ ఎస్ చెల్లింపుల తీరు ను ఆపరేటర్ అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు. మీ సేవ మొదటి అంతస్తును శుభ్రం చేయించి అందులో డివిజన్ లకు చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్లు అర్బన్ మలేరియా సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆఫీసు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాయిలెట్ ప్రాంతాన్ని శుభ్రం చేయించి పూల కుండీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతం లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్ కు పెయింటింగ్ వేయించాలని దాని మీద స్వచ్ఛ సర్వేక్షన్ కు చెందిన కొత్త ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరిక మేరకు, మేయర్ పుప్పాల గుట్ట వాటర్ ట్యాంక్ ను సందర్శించి 34,35 డివిజన్లలో నీటి సరఫరా తీరును అడిగి తెలుసుకోగా, ఆదర్శ కాలనీ లోని 1 2 3 గల్లీలలోని చివరి ప్రాంతాలకు నీరు సరిగా అందడం లేదని తెలుసుకుని, నీటిని అందించడానికి ప్రత్యేకంగా బోరు వేసి మోటర్ ద్వారా నీటిని అందిస్తామని తెలిపారు. చార్ బౌలీ వాటర్ ట్యాంక్ ను సందర్శించి ట్యాంక్ పరిధి లో గల 24,25,26,27,34,35 డివిజన్లలో నీటి సరఫరా జరిగే తీరును అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉదయం 4:30 నుండే నీటి సరఫరా చేస్తున్నామని తెలుపగా మేయర్ అధికారులను అభినందించారు. చార్ బౌళి ట్యాంక్ ఆవరణ లో గల ప్రాంతాన్ని 2-3 రోజుల్లో శుభ్రం చేయడం తో పాటు వాటర్ ట్యాంక్ కు పెయింటింగ్ వేయించాలని టాయిలెట్ లు శుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని ,ఎలక్ట్రికల్ సంబంద మెటీరియల్ ను ముందు రూము లోకి తరలించాలని నర్సరీ ఏర్పాటు పైపులు అమర్చిన ప్రాంతం లో షెడ్డు వేసి డి ఆర్ సి సి అందులో నిర్వహించేలా చూడాలని చెప్పారు. మీ సేవా కేంద్రం వైపు నుండి డైరెక్ట్ గా డి ఆర్ సి సి కి చేరుకునేలా కాంపౌండ్ వాల్ నిర్మించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వ రాజు కుమార స్వామి, ఈ ఈ శ్రీనివాస్ ,డి ఈ లు రంగారావు, కృష్ణ మూర్తి ,ఏ ఈ లు విజయ లక్ష్మి ,హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అదుపు తప్పి ట్రాలీ బోల్తా....16 మందికి తీవ్రగాయాలు

### ముగ్గురి పరిస్థితి విషమం

మల్హర్, మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య : పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న టాటా ఏసీ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడడంతో 16 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు స్థానికుల సహాయంతో మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్హర్రావు మండలంలోని మల్లారం గ్రామానికి మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో కూలీకి బయలుదేరారు. మంథని-





కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఒక్కసారిగా ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మంథని పోలీసులు కేసు నమోదుచేసిన దర్యాప్తు చేస్తున్నారు.



## విప్లవ వీరుడికి కడసారి కన్నీటి వీడ్కోలు

**గుండెపోటుతో సిపిఐ(ఎమ్) పార్టీ నాయకుడు ఆవుల వెంకన్న మృతి.**

**ఇనుగుర్తి మండల ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన ఆవుల వెంకన్న**

**భవన నిర్మాణ కార్మికుడికి సొంత ఇల్లు లేని దుస్థితి.**

**సొంత ఇల్లును ఏర్పాటు చేసి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ(ఎమ్) పార్టీ డిమాండ్.**



ఇనుగుర్తి, మార్చి 22, మేజర్ న్యూస్ (సూర్య): జీవితకాలం ప్రజా ఉద్యమాల కోసం పరితపించి, పీడిత ప్రజలకు అండగా నిలిచి, పోరాటాలు నిర్వహించిన ఎర్రజెండ ముద్దుబిడ్డ ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల వెంకన్న(52) గుండెపోటుతో శనివారం మరణించారు. భవన నిర్మాణ కార్మికుడిగా మంచి పేరు ప్రతిష్టలు ఉన్న కామ్రేడ్ ఆవుల వెంకన్న మరణ వార్త ఇనుగుర్తి గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఇనుగుర్తి మండల ఉద్యమ సమయంలో తనదైన పాత్రను పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఎలాంటి పార్టీ పదవులు ఆశించకుండా పీడిత ప్రజలకు అండగా నిలిచి అంతిమక్షణం వరకు ప్రజాసేవ కోసం పరి తపించారు. భవన నిర్మాణ రంగంలో కార్మికుడిగా పనిచేస్తూ వేల మందికి ఇండ్ల నిర్మాణాలు చేసినప్పటికీ తనకంటూ సొంత ఇల్లు లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబానికి సొంత ఇల్లును ఏర్పాటు చేసి ఆదుకోవాలని సిపిఐ(ఎమ్) పార్టీ డిమాండ్ చేస్తుంది. మృతుడికి భార్య పద్మ, కుమారుడు రవిచంద్ర, కూతురు రిషిక లు ఉన్నారు.

## వేసవిలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

**- కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**




మరిపెడ,మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య):వేసవిలో విద్యార్థులు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని,విద్యతో పాటు శారీరక వికాసంతోనే పూర్తి స్థాయిలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో పది విద్యార్థులకు పరీక్ష అనంతరం మజ్జిక ప్యాకెట్లు మరిపెడ తహసీల్దార్ డి. సైదులు,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ లతో కలిసి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య, షేక్ అఫ్జల్,మమ్మద్ అప్సర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, రవికాంత్,రవి,ప్రమోద్, సర్వర్,షేక్ యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా నాయకులు చిట్యాల సోమన్న**



పాలకుర్తి మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య)అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డ్స్. అన్ని రకాల పెన్షన్స్. ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు 6 గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డ్స్ పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం వల్లనే టిఆర్ఎస్ను ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 16 నెలలు గడిచినప్పటికీ పేదలకు ఇచ్చిన ముఖ్యమైన వాగ్దానాలు అతి గతి లేకుండా పోయిందన్నారు.సర్వే బృందానికి చాలా విషయాలు ప్రజలు తీసుకొచ్చారని 500 రూపాయల గ్యాస్ డబ్బులు పడటం లేదని. రైతుబంధు డబ్బులు పూర్తిగా అమలు కాలేదని,ప్రతి సంక్షేమ పథకానికి అర్హతగా గుర్తించి రేషన్ కార్డులు ఇప్పటికీ ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్, గ్రామ నాయకులు కొనుకటి బుచ్చయ్య, కొంతం నాగరాజు, మహేందర్, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ ట్యాక్స్ లో తారతమ్యాలు చూపొద్దు

**- అందరిని ఒకేలా చూడాలి**

**- మరిపెడ తహసీల్దార్ కువినతి పత్రం అందించిన పట్టణ వ్యాపారులు**



మరిపెడ,మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య):ప్రాపర్టీ కమర్షియల్ ట్యాక్స్ అందరికి సమానంగా వేయాలని,కానీ మరిపెడ మునిసిపాలిటీలో కొంత మందికి మాత్రమే అత్యధికంగా పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మునిసిపల్ అధికారులు అలాంటి చర్యలు మానుకోవాలని తమ ట్యాక్స్ లను రివైజ్ చేయాలని మరిపెడ పట్టణంలోని పలు వ్యాపారులు కోరారు.ఈ మేరకు తహసీల్దార్ సైదులుకు శనివారం వినతిపత్రం అందించారు. తొలుత మరిపెడలోని రాజీవ్ సెంటర్ బొమ్మ నుంచి ఆర్ అండ్ బీ అతిథి గృహం మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు.అనంతరం వారు మాట్లాడుతూ మరిపెడ పట్టణంలో రాష్ట్రంలో ఇతర పురపాలక సంఘాలకు బిన్నంగా అత్యధికంగా వ్యాపార,వాణిజ్య వర్గాలకు ఆస్థి పన్ను విధిస్తున్నారన్నారు.ఈ విషయమై అధికార, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్నాకా పట్టణంలో అశాస్త్రీయంగా ఒక్కొక్కరికి ఒక మాదిరిగా పన్ను విధిస్తున్నారని ఆరోపించారు.పన్ను తగ్గింపు విషయమై శాస్త్రీయ విధానం అమలు చేసి అన్ని వర్గాల వారిని పరిగణలోకి తీసుకొని పన్ను మదింపుపై పరిశీలన చేయాలని,పెంచిన పన్నుల వసూళ్ల ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వర్ రావు,బోనగిరి సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు, గర్రెపల్లి కాంతారావు,శ్రీరంగం శ్రీనివాస్,రాజమాత మధు, వంగవీటి భద్రయ్య,తల్లాడ వెంకన్న,రాకేష్,ఇంజమూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు

**- విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్**

**- ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలో మరో బ్రేకర్ ప్రారంభం**



మరిపెడ,మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య):వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పలు జాగ్రత్తలుపాటించి,నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్ అన్నారు.శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట,సోమ్లతండాకు గ్రామాలను వేరు చేస్తూ విద్యుత్ అంతరాయం తగ్గించడంతో భాగంగా రూ.8.79 లక్షలు మరో బ్రేకర్ను ఏర్పాటు చేయగా సీఈ రాజు చౌహాన్ ప్రారంభించారు.అదేవిధంగా గిరిపురం,ఎల్లంపేట, పెద్దనాగారం విద్యుత్ సబ్ స్టేషన్లను మండలంలోని నీలికుర్తి గ్రామం వద్ద పై మూడు సబ్ స్టేషన్లను రూ.3.26 లక్షలతో (పోల్ పోల్ స్ట్రక్షర్) అనుసందానం చేయడం జరిగిందన్నారు. దీంతో ఏదైన ఒక సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పాడినప్పటికి మిగిలి రెండు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా అనుసందానం చేసినట్లు తెలిపారు. ఆనెపురం స్టేజీవద్ద రూ. రూ.2.25 లక్షలతో 4 కేపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసిన లోవోల్టేజి చెక్ పెట్టినట్లు చెప్పారు.విద్యుత్ అంతరాయానికి తొర్రూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారుల చేస్తున్న కృషిని సీఈ రాజు చౌహాన్ అభినందించాడు.ఈ కార్యక్రమంలో విద్యుత్శాఖ జిల్లా అధికారి జి.నరేష్, ఎంఆర్టీ సునీతాదేవి,డీఈ మధుసూదన్,ఎల్లంపేట ఏఈ బి.అజయ్,లోక్నాథెడ్డి, సబ్ ఇంజనీర్ రుబీనా లైన్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్.వి నేతలంటే వణికిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కే.యు బి.ఆర్.ఎస్వి.ఇంచార్జి జెట్టి రాజేందర్.**



హసన్పర్తి, మార్చి22, మేజర్ న్యూస్ (సూర్). అసెంబ్లీ సమావేశాల సేపథ్యంలో శనివారం మూడవ సారి కే.యు బి.ఆర్.ఎస్వి. ఇంచార్జి జెట్టి రాజేందర్ ను హసన్పర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టుమని పది రోజులు కూడా అసెంబ్లీ సమావేశాలను జరుపని ప్రభుత్వానికి ముట్టడి భయం పట్టుకుందన్నారు. భయంతో ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతారని ప్రశ్నించారు. 15 నేలల ప్రభుత్వంలోనే అక్రమ అరెస్టులతో అణిచివేస్తాం అంటే, ఇంకా మున్ముందు ఉద్యమాన్ని ఏ రీతిలో తొక్కివేస్తారో అర్థం చేసుకోవచ్చు. కానీ నయవంచక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో హామీల అమలు విషయంలో ప్రధాన ప్రతిపక్ష విద్యార్థి విభాగంగా ప్రజా క్షేత్రంలో,విద్యార్థుల సమక్షంలో తప్పక చీల్చిచెండాడుతామని రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాయంత్రం రాజేందర్ ను పోలీసులు సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## అన్ని షాపులు బిల్ బుక్ మెంటేన్ చేయాలి

### - మరిపెడ వ్యవసాయఅధికారి వీరాసింగ్



మరిపెడ,మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య):వచ్చే వానకాలం సీజన్ వరకు అన్ని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ మేంటేన్ చేయాలని, రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని మరిపెడ ఏవో వీరాసింగ్ సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణ దారులు అందుబాటులో ఉండాలన్నారు.ఈ పాస్ తప్పనిసరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు,పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంటకు అనుగుణంగా ఫెస్టిసైడ్స్ ఇచ్చి వారికి వాటి గురించి వివరించాలన్నారు. మారుతున్న కాలానికి,భూ స్వరూపానికి అనుగుణంగా పంటలు,వాటికి వాడే ఫెస్టిసైడ్లను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, జనరల్ సెక్రటరీ హరిష్, కోషాధికారి సురేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు,ఫెర్టిలైజర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## వసంత నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



కాజీపేట మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని జూబ్లీ మార్కెట్ లోగల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహించబడే వసంత నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగల్లపూడి శ్రీనివాసు శర్మ మాట్లాడుతూ మార్చ్ 30 తెలుగు నూతన సంవత్సరం (ఉగాది) నుండి ఏప్రిల్ 6 శ్రీరామనవమి వరకు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వసంత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాలు దేవాలయ పూజారి జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో అనగం యాదగిరి, మిట్టపల్లి రవీందర్, బెదిరికోట రంజిత్, రావుల వెంకట్, చిలువేరు మహేష్, దారం సత్యనారాయణ, సురేష్, కోదిరిపాక రఘు, గందె రాము, రవితేజ, భరత్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నెల్లికుదురు మార్చి 22 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన చెందపాక రామక్కమరణం గ్రామానికితీరని లోటు అని డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి అన్నారు.శనివారంఇటీవలెఅనారోగ్యంతో మృతి చెందినచందపాక రామక్క కుమారుడు రామకృష్ణ నికాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శికాసం లక్ష్మారెడ్డి పరామర్శించి,కాంగ్రెస్ మండల కార్యవర్గంతోకలిసి ఆర్థికసహాయంఅందించి,వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరంఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలుగా చౌక దుకాణంనడపుతూ గ్రామానికి సేవలు అందించారనిఅన్నారు.పార్టీ ఎల్లవేళలామీకుటుంబానికిఅండగా నిలుస్తుందని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోకొరివిశెట్టి వెంకన్న,సుంకర శీను,వడ్డెబోయిన బాబురావు, చీకటి జగదీష్ గౌడ్,రావుల సతీష్,కనకంకృష్టయ్య, వెంకన్న,కోయ్యేడి దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీ విశ్వావసునామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

కాజీపేట మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య) గురు మదనానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి చేతుల మీదుగా పురాణ వాచస్పతి కరీంనగర్ వాస్తవ్యులు పురాణం మహేశ్వర శర్మ గార్లచే శ్వేతార్క గణపతి దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయికృష్ణశర్మ సిద్ధాంతి గురు మదనానంద సరస్వతి పీఠం పంచాంగాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పీఠాధీశ్వరులు మాట్లాడుతూ అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి ని కోల్పోవడం చాలా బాధాకరమైనటువంటి విషయమని వారి పరంపరను కొనసాగిస్తున్న వారి పుత్రులు శిష్యులు అయినవోలు రాధాకృష్ణశర్మ సిద్ధాంతి, అయినవోలు సాయి కృష్ణ శర్మ సిద్ధాంతులను ఆశీర్వదించినారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం నందు ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సిద్ధాంతిలు మరియు వేద పండితులు ఘనపాఠీలు ఉపన్యాస కర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామివారి శిష్యులు కందికోట నవీన్ కుమార్ శర్మ సన్నిధానం రఘురామ శర్మ, ఫణిధర్ శర్మ, రఘు శర్మ, జ్ఞాన సరస్వతి క్షేత్ర పరంపర అర్చకులు మురళిశర్మ, అంకుష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీల ఎన్నిక



తరిగొప్పుల మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య)యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు .శనివారం మండల కేంద్రంలో యాదవ సంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ సమక్షంలో వివిధ గ్రామాల అధ్యక్ష , ఉపాధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ పాల్గొని తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడి గా జల్తారు మహేందర్ , ఉపాధ్యక్షుడి గా పోతర బోయిన ఎలేందర్ యాదవ్ , మండల జనరల్ సెక్రెటరిగా మోడీకే కుమార్ ని , అదేవిధంగా కాయితపల్లి గ్రామ అధ్యక్షుడిగా కాగిత శ్రావణ్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు.తమ పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు చెవుల పరశురాములు యాదవ్, నర్మేట మండల అధ్యక్షులు చెవుల రాజు యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్.





### ఎముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేసిన మాజీ ఎంపీటీసీ,సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్.

గూడూరు మార్చి 22 మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్ తన సొంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేసి ముస్లిం హిందూ భాయ్ భాయ్ అని అనిపించుకున్నారు మల్లేష్ యాదవ్ గత ఐదు సంవత్సరాల నుండి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తుండడం హిందూ ముస్లింల ఐక్యతను పెంపొందిస్తుంది .ఈ ఇఫ్తార్ విందులో మండలంలోని ముస్లింలు సుమారుగా120 మంది ఇఫ్తార్ విందులో పాల్గొన్నరని, రంజాన్ నెల ఉపవాసాలతో ఉన్న ముస్లిం సోదరులకు హిందూ ముస్లిం తేడా లేకుండా ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేశారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలి



### సిఐటియు జిల్లాఉపాధ్యక్షులుబొల్లం ఎల్లయ్య చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నెల్లికుదురుమార్చి 22 మేజర్ న్యూస్(సూర్య) గ్రామపంచాయతీ ఉద్యోగులకువర్కర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలనిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజుకుతెలంగాణ గ్రామ పంచాయతీఎంప్లాయిస్అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోపలు సమస్యలతో కూడిన వినతిపత్రం చేశారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూరాష్ట్రంలో సుమారు60 వేల మందిఉద్యోగులు ఉన్నప్పటికీ9 నెలలుగావేతనాలుచెల్లించలేదని,గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఐదు లక్షలఇన్సూరెన్స్, ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించివర్కర్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని అన్నారు.కార్మికులు చనిపోతే ఆ స్థానంలోకుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,చనిపోయిన వారికి పదివేల నుండి 20,000 వరకుఅందివ్వాలని అన్నారు.ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీవో 51 నిరద్దు చేయాలని అన్నారు.ప్రభుత్వంస్పందించివేతనాలు వెంటనే ప్రకటించాలని అన్నారు.ఈనెల 25న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికిఅధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శివెంకన్న,కోశాధికారి ఎండి సుభాన్,ఎస్.కె చాంద్ పాషా,హెచ్ వెంకన్న,జి భాష,హనుమ,బిక్షం,వెంకటయ్య,రాంకోటి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మండలంలో ఆయిల్ పామ్ తోటల పరిశీలన ఉద్యానవన శాఖ అధికారి బి.మానస



దంతాలపల్లి మార్చి 22(సూర్య న్యూస్)మండలం లోని గున్నెపల్లి మరియు కుమ్మరి కుంట్ల గ్రామాల్లో శనివారం,ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఉద్యానవణ శాఖ అధికారి బి.మానస పరిశీలన చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు లో వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారు రైతులకు సూచించడం జరిగింది.ఆయిల్పామ్ చెట్టు పాధు చుట్టు - జనుము జీలుగా రెండు వరసలు వేయాలని,వీటి వల్ల ఎండ నుండి ఆయిల్పామ్ చెట్లకు రక్షణ . కొమ్ము పురుగు నివారణ కు లాంబ్డా సైహలోథ్రిన్ ఒక ఎం ఎల్ లీటరు ం సాఫ్ -ఒక గ్రాము లీటరు వాటర్ కి కలిపి స్ప్రే చెయ్యాలిని సూచించారు .బిందు సేద్యం ద్వారా లేత తోటలలో ఇవ్వాలిఅని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్,ఆయిలఫెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ అఖిల్ మరియు రైతులు ఉన్నారు.

## అగ్రకుల దూరహంకారంతో దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అశ్విన్



నెల్లికుదురు మార్చి 22 మేజర్ న్యూస్(సూర్య) దళితవ్యక్తిపై అగ్రకులదూరహంకారంతోదాడి చేసిన వారినివెంటనే శిక్షించాలనిఅంబేద్కర్ యువజన సంఘంమండలఅధ్యక్షులు హెచ్ అశ్విన్ అన్నారు. శనివారంమండల కేంద్రంలోని యెహోవానిషి రైస్ మిల్లులో బిర్రు సందీప్ పైచేసిన దానిని వ్యతిరేకిస్తూదాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడుహెచ్ అశ్విన్ డిమాండ్ చేశారు. అనంతరం అశ్విని మాట్లాడుతూ సందీప్అనే వ్యక్తి దళితుడు కావడంతోఉద్దేశపూర్వకంగా నేఅతనిపై దాడికి పాల్పడ్డారని,అతనికి సంబంధించిన రైస్ మిల్లుపైదాడి చేసే ఫర్నిచర్ ధ్వంసం చేశారని అన్నారు.తనను బెదిరిస్తూ దాడి చేశారనిపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని,దాడికి కారకుడైన పగడాల రాజునువెంటనే అదుపులోకి తీసుకొనిరిమాండ్ కు తరలించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలోదళిత సంఘం జిల్లా నాయకులు ఇసంపల్లిసైదులు,ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్య క్షులువెంకన్న,ఎమ్మార్పీఎస్ నాయకులురాజు,కృష్ణ,రమేష్,మల్లేష్, యాదయ్య, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# డీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక...





### మండల అధ్యక్షునిగా కీర్తి నాగయ్య. ప్రధాన కార్యదర్శిగా దేవరాజు మల్లేశం

కేసముద్రం,మార్చి 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో డిటిఎఫ్ కేసముద్రం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి భీముడు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు.డీటీఫ్ కేసముద్రం మండల నూతన అధ్యక్షులుగా కీర్తి నాగయ్య ,ప్రధాన కార్యదర్శిగా దేవరాజు మల్లేశం,జిల్లా కౌన్సిలర్లుగా మూడు బీముడు,గంగుల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు బి.బాలాజీ హాజరయ్యారు.

**విద్యారంగ బడ్జెట్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం..**

నాణ్యమైన విద్య అత్యుత్తమ భవిష్యత్తుకు పునాది అని డిప్యూటీ సీఎం తన బడ్జెట్ నివేదికలో పేర్కొన్నారని, నాణ్యమైన విద్య అందించడానికి సరియైన నిధులు కేటాయించ కుండా నాణ్యమైన విద్య ఎలా అందుతుందని,అతి తక్కువ బడ్జెట్ ని కేటాయించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని డిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కక్కెర్ల కృష్ణమూర్తి విమర్శించారు. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ..

విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని పదిహేను శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటు వంటి ప్రభుత్వం ఇప్పటికి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికి తగినంత నిధులు కేటాయించక పోవడం విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ సంవత్సరం 21292 కోట్లు కేటాయించి నప్పటికిన అవి ఏ మూలకు సరిపోనటువంటి నిధులని, బడ్జెట్లో 7.3 శాతం మాత్రమే పెరిగిందని, దీనిలో ఇంకా ప్రైమరీ ఎడ్యుకేషన్ కు సంబంధించి 17942 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, ఇంత తక్కువ బడ్జెట్ తో నాణ్యమైన విద్య ఎట్లా సాధ్యమవు తుందని ఆయన ప్రశ్నించారు.భవిష్యత్తుకు పునాది వేస్తామని చెప్పిన విద్యకు అతి తక్కువ బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఏ రకమైనటువంటి విద్యను అందించబోతు న్నరో అర్థమవుతున్నదని,ఒకవైపు ఉపాధ్యాయులకు రావలసినటువంటి పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయని, డిఏలు రాలేదు, పిఆర్సి లు రాలేదు, ఇప్పటికే బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని చెప్పి విద్యా పరిరక్షణ కమిటీతో కలిసి డిటిఎఫ్ అనేక ఉద్యమాలను చేస్తూ వస్తున్నదని అన్నారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం నీటిని రక్షించాలి





### -జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి.

కురవి మార్చి 22,మేజర్ న్యూస్ (సూర్య):భవిష్యత్ తరాల కోసం నీటిని రక్షించాలనిజిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి అన్నారు.ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. అనంతరంజిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.

భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను,అందజేశారు.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు.కార్యక్రమం లో మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారిమురళి,పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకొని శనివారం పార్థివ దేహానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అదేవిదంగా పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామంలో మారజోడు పుల్లమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్నరాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మరియు అదే గ్రామనికి చెందిన మట్ట శ్రీను ప్రమాదవాషత్తు ఆక్సిడెంట్ జరగగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పిటిసి పూస్కూరి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మహేందర్ నాయక్, జోగు గోపి,పసుల వెంకటేష్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు అవగహన

### -డి ఆర్ డి ఏ, కో ఆర్డినేటర్ రమణమ్మ



దంతాలపల్లి మార్చి22,(సూర్య న్యూస్) మండలం లోని కుమ్మరి కంట్ల గ్రామము లో రెండు వేల ఇరవై ఐదోవఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు (వి ఎల్ ఆర్ ) వడ్డీ లేని రుణం ప్రభుత్వం ద్వారా ఆయా సంఘాలకు పొదుపు ఖాతాలో జమ కావడంతో గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించినట్లు,సెర్ప్ డి ఆర్ డి ఏ కో ఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ తెలియజేసారు, ఈ కార్యక్రమం లో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, వి.మల్లేష్, ఎం.రమేష్, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## -భగత్ సింగ్ ఆశయసాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి.

### -ఎస్ఎఫ్ఐ కొరవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్.




కురవి మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య ):భగత్ సింగ్ ఆసియా సాధనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్ అన్నారు. శనివారం కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా భగత్ సింగ్ జీవిత చరిత్రపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారని అన్నారు.. ప్రతి ఒక్క విద్యార్థి భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకులు జక్కుల గణేష్, వీరన్న, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నేనున్నా,,,

### ఆర్థిక సహాయం అందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు,



పెద్దవంగర, మార్చి 22, (సూర్య న్యూస్)బాధిత కుటుంబాలకు అండగా నేనున్నానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.. శనివారం మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మరబోయిన నరేష్ తండ్రి ఇటీవలే మరణించినందున వారి చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,, నాయకులు శ్రీరామ్ సుధీర్,విజయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం..





### జీవకోటికి ప్రాణాధారం నీరు -అచ్చసుదర్శన్

నడి కూడ మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పచ్చని చెట్లతో, పారే నదులతో, అందమైన పక్షులు, అలరించే జంతువులతో, ఎన్నో జీవుల్ని కలిగి వున్న గ్రహం ఈ భూమి. ఈ జీవులన్నిటి మనుగడకు కావలసినది నీరు. అటువంటి నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ప్రజలకు అవగాహన కలిగించుటకు 1993వ సం॥లో ఐక్యరాజ్యసమితి మార్చి 22ని 'అంతర్జాతీయ జల దినోత్సవం'గా ప్రకటించిందని,భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరయితే ఉందో, ఇప్పుడు కూడా అంతే నీరు ఉంది. పెరగడం కాని, తరగడం కాని లేదు. కానీ ప్రపంచ జనాభా నిత్యం పెరుగుతునే ఉంది. అందుకే కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు.భూమి మీద ఉన్న నీటిలో 97% ఉప్పునీరు. కేవలం 3% మాత్రమే మంచినీరు. ఈ నీటిని మనం చాలా పొదుపుగా ఉపయోగించుకోవాలని, ప్రపంచంలో భారీయుద్ధాలలో చనిపోయిన వారికన్నా కలుషిత నీరు తాగడం వలన మరణించిన వారి సంఖ్య ఎక్కువని, సంవత్సరానికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి మరణిస్తున్నారని అన్నారు. కాబట్టి, నీటిని పొదుపుగా వాడుట, కలుషితం అవకుండా కాపాడుట మన అందరి యొక్క బాధ్యత అని,సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేక జీవకోటి మనుగడ లేదని అన్నారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



### వడ్డీ లేని రుణాలు అందించడం అభినందనీయం

### ఏపీఎం శ్రీధర్ రెడ్డి

శాయంపేట, మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య : మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో మండలంలోని సురేఖ మండల సమాఖ్య పరిధిలోని 841 సంఘాలకు కోటి 59 లక్షల 60 వేల వడ్డీలు లేని రుణాలను మంజూరు చేసినందుకు అధ్యక్షురాలు శిరీష సంఘ సభ్యులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమైక్య భవనం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్క( అనసూర్య ), స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏపీఎం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగాం జిల్లా స్టేషన్ ఘణ పురం పర్యటన సందర్భంగా మహిళా స్వయం సహాయక సభ్యులతో చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల గురించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద ఉమ్మడి వరంగల్ జిల్లాకు 100 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిసిలు కేదారి విజయ్ కుమార్, ప్రభాకర్, హేమలత, సిపిఓ ఆడిటర్లు రామ తార,మల్లేశం, వివో అధ్యక్షురాల్లు పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె దవాఖాన వైద్యం..!




### విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బంది

### వైద్యం కోసం పడిగాపులు కాస్తున్న రోగులు

భీమదేవరపల్లి, మార్చి 22(మేజర్ న్యూస్ సూర్య):గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె దవాఖానాలను ఏర్పాటు చేశాయి. గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా గుర్తించి స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, సహాయ సిబ్బందిని నియమించి గ్రామీణులకు సేవలందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పల్లె దవాఖానాల్లో వైద్య సిబ్బంది ఎప్పుడొస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. శనివారం ఉదయం భీమదేవరపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాలో వైద్య సిబ్బంది లేక అదే గ్రామానికి చెందిన పిట్టల నారాయణ అనే వృద్ధుడు గంటల తరబడి వేచి చూశాడు. మోకాళ్లు నొప్పులుగా ఉన్నాయని, తనకు తన భార్యకు మందులు తీసుకువెళ్లడానికి వచ్చినట్లు తెలిపాడు. మధ్యాహ్నం అయినా వైద్య సిబ్బంది రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె దవాఖానాలో వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరైన విషయంపై మండల వైద్యాధికారి డాక్టర్ రెహమాన్ ను వివరణ కోరగా కొప్పూరు గ్రామంలో లెప్రసీ, వ్యాక్సినేషన్ సర్వేకు వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. దవాఖానాలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఎవరు అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి పల్లె దవాఖానా లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజల కోరుతున్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

## వడ్డీ లేని రుణాలు అందించడం అభినందనీయం

## ఏపీఎం శ్రీధర్ రెడ్డి



శాయంపేట, మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య : మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో మండలంలోని సురేఖ మండల సమాఖ్య పరిధిలోని 841 సంఘాలకు కోటి 59 లక్షల 60 వేల వడ్డీలు లేని రుణాలను మంజూరు చేసినందుకు అధ్యక్షురాలు శిరీష సంఘ సభ్యులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమైక్య భవనం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్క( అనసూర్య ), స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఏపీఎం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగాం జిల్లా స్టేషన్ ఘణ పురం పర్యటన సందర్భంగా మహిళా స్వయం సహాయక సభ్యులతో చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల గురించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద ఉమ్మడి వరంగల్ జిల్లాకు 100 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిసిలు కేదారి విజయ్ కుమార్, ప్రభాకర్, హేమలత, సిపిఓ ఆడిటర్లు రామ తార,మల్లేశం, వివో అధ్యక్షురాల్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన రైతు మృతి



భీమదేవరపల్లి, మార్చి 22(మేజర్ న్యూస్ సూర్య):ఓ వ్యక్తి బైక్ నిర్లక్ష్యంగా నడిపిన ఘటనలో రైతు మృతి చెందిన ఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన గబ్బెట లింగయ్య (60) అనే రైతు శు క్రవారం సాయంత్రం కొత్తకొండ రోడ్డు వైపు ఉన్న తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన బొల్లెపల్లి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి నిర్లక్ష్యంగా, అతివేగంగా బైక్ నడుపుతూ లింగయ్యను వెనకవైపు నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లింగయ్యను స్థానికులు 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు గబ్బెట రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## కాజిపేట్ ప్రజలకు విజ్ఞప్తి ఐపీఎల్ క్రికెట్ లో

## బెట్టింగులు కట్టి ప్రాణం మీదికి తెచ్చుకోకండి

## -కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి



కాజీపేట మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య) బెట్టింగ్ యాప్ ల ద్వారా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా జరుగుతున్న సిబిఐ ఎంక్వైరీ లో ఎంతోమంది సెలబ్రిటీలు చిక్కుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ల ద్వారా ఎంతోమంది అమాయకులు చిక్కుకున్నారు. ప్రాణాలు సైతం కోల్పోయారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ పోటీలు మొదలయ్యాయి, తాజాగా ఇప్పుడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ మొదలైంది కనుక కాజీపేట పట్టణ ప్రజలకు నేను చెబుతున్నది ఒక్కటే, దయచేసి బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి. కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం. చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి తస్మాత్ జాగ్రత్త... పెద్దలకు సూచన : ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది. ఎవరైనా ఐ. పి.ఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు అని కాజీపేట సీఐ వై సుధాకర్ రెడ్డి అన్నారు.

# మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైనది








## పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరం

## మహిళ అధ్యక్షుల సమీక్ష సమావేశం నిర్వహణ

## - కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి

## నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య):దేశ రాజకీయాలలో నారీమణుల పాత్ర కీలకమైనది కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని, ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం మహిళలు నాయకత్వ పదవులు పొందాలని, పాసివ్‌గా కాకుండా యాక్టివ్‌గా పార్టీలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని, సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని చెప్పారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని, మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని అన్నారు. పార్టీ తరఫున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని అన్నారు. పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ, మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు, అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశం చివర్లో, అన్ని గ్రామాల మహిళా అధ్యక్షుల అభిప్రాయాలు విన్నారు. రాబోయే కార్యాచరణపై స్ఫూర్తినిచ్చే సూచనలు చేశారు. మహిళల నడుమ సంఘీభావం పెరిగేలా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మండల గ్రామ మహిమ నాయకురాలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

## ప్రజా పాలన ప్రక్కన పెట్టి ముందస్తు

## అరెస్టులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శివ



శాయంపేట, మార్చ్ 22, మేజర్ న్యూస్ సూర్య : ప్రజా సమస్యలను, ప్రజా పాలనను ప్రక్కన పెట్టి బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ విమర్శించారు. శనివారం ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగానికి 23 వేల 108 కోట్ల నిధులు కేటాయించడంపై, విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడంపై, ప్రజా వ్యతిరేక విధానాలపై ఎక్కడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతూ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిస్తారని బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటున్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను పక్కనపెట్టి, బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను వేసి ప్రజా పాలనపై దృష్టి సారించాలని, బడ్జెట్ కేటాయింపులో అన్ని రంగాలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇకముందు కూడా అక్రమ అరెస్టులను పునరావృత్తం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు క్షమించరని తెలిపారు.

# వరికోత మిషన్ ఢీ-కొట్టిన తోటకూరి యాదయ్య చికిత్స పొందుతూ మృతి



దేవరుప్పుల మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడకు చెందిన తోటకూరి యాదయ్య గురువారం తన స్వంత పని నిమిత్తం సైకిల్ తొక్కుకుంటూ ఇంటి నుండి దేవరుప్పుల చౌరస్తాకు వెళుతున్న మార్గం మధ్యలో అనగా వాగుపై ఉన్న బ్రిడ్జి సమీపంలో గల దుర్గమ్మ గుడి వద్ద (బ్రిడ్జిపై) ధర్మాపురం వైపు నుండి దేవరుప్పుల చౌరస్తా వైపుకు వరి కోతమిషన్ నడుపుకుంటూ వస్తున్న రాపాక కు చెందిన గొలుసుల తిరుమలేష్ అనే డ్రైవర్ వరికోత మిషన్ ను వేగంగా నడుపుకుంటూ వచ్చి అతన్ని వెనుక నుండి బలంగా ఢీ-కొట్టడంతో ఈ ప్రమాదంలో అతడి రెండు కాళ్లకు, శరీర భాగంలోని ఇతర చోట్ల బలమైన దెబ్బలు తగలగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం 6:20 నిమిషాలకు మరణించాడని స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. మృతుడి కుమారుడు తోటకూరి రామచంద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### బీరిశెట్టిగూడెం క్రైస్తవుల ఘటన సమస్య పరిష్కారం

**-ఈ ఘటన పై దంతాలపల్లి పోలీస్ పనితీరు భేష్**

**-ఇరువర్గాలు మాట్లాడుకొని సమాదాన పరుచుకున్నారు**

**-అన్ని మతాల సామరస్య బావంతో మేదలాలి**

**- ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి మార్చి 22,(సూర్య న్యూస్)దంతాలపల్లి మండలం బీరి శెట్టిగూడెం గ్రామము లోక్రైస్తవులకు జరిగిన అవమానం పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం పై గ్రామ సంఘటనకు కారకులు అయినా వారి తరుపు కొందరు నాయకులు, మరియు పాస్టర్ ల సంఘము నాయకులు జరిగిన తప్పును సరిదిద్ది, మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగ కుండా శాంతి యుతంగా మాట్లాడుకొని సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా పోలీస్ఎస్సై పిల్లల రాజు,సిబ్బంది ఇరువర్గాలకు కన్సిలింగ్ ఇచ్చి మరోమారు ఇలాంటి సంఘటనలు జరిగితే చరిగే పరిణామల పై అవగాహన కల్పించారు,ఇరువర్గాలు రాజిపడి సమాదాన పరుచుకొని వెళ్లారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయకులు పోలీస్లకు ధన్యవాదాలు తెలియజేశారు ,బిజెపి నాయకులు, పాల్గిన్నారు

# బీఆర్ఎస్ పార్టీ నాయకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



దేవరుప్పుల మార్చి 22 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తీగల పరశురాములు ఇటీవల తాడిచెట్టు పై నుండి జారిపడి చికిత్స చేయించుకున్న అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతడిని, అదే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జక్కి నర్సయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతడిని, వీరిద్దరిని వేరువేరుగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండలం ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు తీగల యాదగిరి యాకన్న గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి: ఏపిఎం దేవానంద్



భీమదేవరపల్లి, మార్చి 22(మేజర్ న్యూస్ సూర్య):మానవ అక్రమ రవాణాను అరికడదామని ఏపీఎం దేవానంద్ అన్నారు. మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై భీమదేవరపల్లి భరతమాత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా గ్రామ సంఘాల కార్యకర్తలు, గ్రామ సంఘాల సభ్యులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఏపీఎం దేవానంద్ మాట్లాడుతూ బాలలు, యువతులు, మహిళలు రవాణా సమయంలో గానీ, పనిచేసే ప్రదేశాల్లో గానీ హింసకు గురైతే బలవంతపు తరలింపుకు గురికాకుండా ప్రతి మానవుని హక్కును కాపాడాలన్నారు. మానవ అక్రమ రవాణా నిరోధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, పులి సరళ, అంగన్వాడీ సూపర్వైజర్ సుశీల, సిసిలు నాగమణి, కరుణాకర్, సదానందం, సతీష్, మండల సమాఖ్య సిబ్బంది నాగరాజు, సంధ్యారాణి, అన్ని గ్రామాల వీ ఓ ఏ లు, అధ్యక్షులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవసాయ కూలీల సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించండి




**బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు**

హనుమకొండ ,మార్చి 22, మేజర్ న్యూస్ సూర్య, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. స్వాతంత్రం వచ్చిన 77 ఏళ్ల తర్వాత కూడా ఉండడానికి ఇండ్లు, బ్రతుకుదెరువుకు భూమి లేని పేదలు కోట్లాదిమంది ఉన్నారని తెలిపారు. ఇది అత్యంత ఘోరమైన విషయం అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పేదరికం రూపుమాపాల్సిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు గ్రామీణ పేదలకు బడ్జెట్ కేటాయింపుల్ని తగ్గించడమే కాకుండా అంతో ఇంతో ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేస్తున్నదని వెంకట్ రాములు పేర్కొన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రం లో గల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో మునిగాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనవంతులకు ముఖ్యంగా కార్పొరేట్లకు అనేక రాయితీలు ఇవ్వడమే కాకుండా వాళ్లకు బ్యాంకులు ఇచ్చిన లక్షల కోట్ల రుణాలను సైతం ఒకపక్క మాఫీ చేస్తూ ప్రభుత్వం పేదల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. అనేక దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న కొద్దో గొప్పో హక్కులను కేంద్రం కాలరాసే ప్రయత్నం చేస్తే అనుభవం ఉన్న కార్మిక వర్గం పదునైన పోరాటాలు చేసి ప్రభుత్వం మెడలు వంచక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, వారికి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత పేదల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల నుంచి క్రమ పద్ధతిలో పోరాటాలకు సంఘం రూపకల్పన చేసిందని, అట్టి పోరాటాల్లో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున సమీకరించబడాలని, అందుకు జిల్లా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా వెంకట్రాములు పిలుపునిచ్చారు.సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజ%శీ%, సహాయ కార్యదర్శి బొట్టు బిక్షపతి, నాయకులు గోకల రాజయ్య, పసునూరి సునీల్, కొట్టెపాక రవి, జూపాక రవిలి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.